

ఎట్టకేలకు..

ఎల్‌ఆర్‌ఎస్‌కు ప్రభుత్వం యోచన

చట్టం తెచ్చిన చిక్కులు...

భూముల క్రమబద్ధీకరణకు గాను చట్టంలో అనేక చిక్కులు ఉన్నాయి. లే అవుట్ లేని వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ఆ చట్టం ప్రకారం తిప్పలు తప్పవు. అనధికార వెంచర్లలో కొనుగోలు చేసిన ప్లా టును ఆనుకొని ఉన్న రోడ్డు కనీసం 30 ఫీట్ల వెడల్పు ఉండాలి. రోడ్డు తక్కువగా ఉన్న పక్షంలో సదరు ప్లా టు నుంచే రోడ్డుకు సరిపడా స్థలం మినహాయించి, మిగిలిన భూమికే ఎల్‌ఆర్‌ఎస్ వర్తింపజేస్తారు. అంటే రోడ్డుకు పోను మిగిలిన స్థలం మాత్రమే భూమి య జమానికి దక్కుతుందన్న మాట. కాయ కష్టం చేసి, కూడబెట్టుకున్న డబ్బులతో కొనుగోలు చేసిన ప్లాట్లు కూడా పూర్తిస్థాయిలో దక్కే అవకాశం లేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల తప్పిదం కారణంగా ప్లాట్లు కొను గోలు చేసిన వారు అదనపు ఖర్చులు భరించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

● నాలుగేళ్ల తరువాత మోక్షం

● వన్‌టైం సెటిల్‌మెంట్‌తో రిజిస్ట్రేషన్లకు సన్నాహాలు

మంచిర్యాల, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): భూములను క్రమబద్ధీకరించేందుకు లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్‌ఆర్‌ఎస్)ను రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెరపైకి తేవడంతో ప్రజల దృష్టంతా విధి విధానాలపైనే కేంద్రీకృతమై ఉంది. 2020 సెప్టెంబర్‌లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మున్సిపల్, పంచాయతీరాజ్ చట్టం ప్రకా రం ఎల్‌ఆర్‌ఎస్ చార్జీలు ప్రజలపై మోయలేని భారం మోపిందనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్త మవుతున్నాయి.

దీంతో సామాన్య ప్రజలు లబోదిబోమంటుం డగా, కాంగ్రెస్ ప్రభుత్వం వన్‌టైం సెటిల్‌మెంట్‌తో ఎల్‌ఆర్‌ఎస్ చేసేందుకు తీసుకున్న నిర్ణయంపట్ల ఆసక్తితో ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సి పాలిటీలు, గ్రామ పంచాయతీల్లో అక్రమ లే అవు ట్లు, రిజిస్ట్రేషన్లు లేని ప్లాట్లను క్రమబద్ధీ కరిం చేందుకు 2020 సెప్టెంబర్ 1న బీఆర్‌ఎస్ ప్రభు త్వం జీవో విడుదల చేసిన విషయం తెలిసిందే.

ఇందులో భాగంగా 26 ఆగస్టు 2020 లోపు సేల్ డీడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసిన లే అవుట్ యజమానులు, ప్లాటు ఓనర్లకు ఎల్‌ఆర్‌ఎస్‌కు అవకాశం కల్పించినట్లు ప్రకటించింది. అప్పటి ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకా రం ఎప్పుడో 20 ఏళ్ల క్రితం ఇండ్లు నిర్మించుకొని, ఇంటి పన్నులు చెల్లించి, అనేక పర్యాయాలు క్రయ విక్రయాలు జరిపి ప్రొసీడింగులు పొందిన స్థిరా స్థులకు సైతం ఎల్‌ఆర్‌ఎస్ అమలు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. లేని పక్షంలో అవసరం మీద వాటికి క్రయ విక్రయాలు జరిపే అవకాశం ఉండదు. ఇలా భూముల రిజిస్ట్రేషన్లకు బీఆర్ ఎస్ ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ పేరుతో లంకె పెట్టడంతో సామాన్య ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు ఎల్‌ఆర్‌ఎస్.... కొత్తగా లే అవుట్ లేని వెంచర్లలోని ప్లాట్లకే వర్తింపజేస్తారా...లేదా అన్ని ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలనే నిబంధన విధి స్తా రా...? అన్న అంశం ప్రస్తుతం చర్చనీయాంశం అవుతోంది.

భూముల క్రమబద్ధీకరణ పేరుతో అప్పటి ప్రభుత్వం ప్రజలపై అధిక భారమే మోపేందు కు సిద్ధపడింది. ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం అప్పటికే రిజిస్ట్రేషన్లు కలిగి ఉన్న భూములకు రెండిం తలు చార్జీలు చెల్లిం చాల్సి వస్తోంది. ఉదాహరణకు 200 చ.గ ప్లాటు 168 చ.మీ.తో సమానం.

అప్పటి ప్రభుత్వం నిర్ణయించిన చార్జీల ప్రకారం 168 చదరపు మీటర్లకు రూ. 400 చొప్పున లెక్కిస్తే రూ. 67,200 చార్జి అవుతోంది. 3000 చ.గజాల లోపు భూమికి 25 శాతం క్రమబద్ధీకరణ చార్జీలు వసూలు చేస్తుండగా పై ప్లాటుకు (168×400) రూ. 16,800 ఎల్‌ఆర్‌ఎస్ చార్జీ చెల్లించాల్సి ఉంటుంది. సదరు స్థలం నాన్ లే అవుట్ గనుక పార్కు స్థలం కింద

ఎల్‌ఆర్‌ఎస్ పేరుతో వడ్డన..

చూపనందున అదనంగా ఓపెన్ స్పేస్ కంట్రి బ్యూషన్ చార్జీల కింద ప్లాటు మార్కెటు విలువ పై మరో 14 శాతం పన్ను విధిస్తారు. ఈ లెక్కన మార్కెట్ విలు వ రూ. 1200 ఉన్న చోట 168 చదరపు గజాల స్థలా నికి రూ. 2 లక్షల 1600 ధర పలుకుతుంది. ఇందు లో 14 శాతం పన్ను కింద రూ. 28,224 వసూ లు చేస్తారు. ఇలా ప్లాటు క్రమబద్ధీకరణ కోసం ఎల్‌ఆర్ ఎస్ కింద రూ. 16,800తోపాటు ఓపెన్ స్పేస్ కంట్రి బ్యూషన్ చార్జీల కింద రూ. 28,224 చెల్లించాలి. అం టే ప్లాటు క్రమబద్ధీకరణ అయ్యే సరికి రెండు కలిపి రూ. 45,024 చెల్లించాల్సి ఉంటుంది. ఇలా దశాబ్దాల కాలం నాటి ప్లాట్లకు సైతం ఎల్‌ఆర్‌ఎస్ చెల్లించాలని బీఆర్‌ఎస్ ప్రభు త్వం చట్టం తెచ్చింది.

పకడ్బందీగా అమలు చేసేలా...

అనధికార లే అవుట్లలోని ప్లాట్లను క్రమ బద్ధీకరిం చేందుకు తెచ్చిన ఎల్‌ఆర్‌ఎస్‌ను పకడ్బం దీగా అమలు చేసే ఆలోచనలో రేవంత్ సర్కారు ఉంది. కొన్నిచోట్ల రిజిస్ట్రార్‌లు లే అవుట్‌లేని స్థలాలకు అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేస్తుండటంతో ప్రభుత్వాదాయానికి భారీ గండి పడుతోంది. దీన్ని నివారించేందుకు ఏళ్ల తరబడి పెండింగులో ఉన్న మొత్తం దరఖాస్తులను ఒకేసారి పరిష్క రించడానికి..

(తరువాయి 7వ పేజీలో)

రక్తదానం మరొకరికి ప్రాణదానం

ప్రిన్సిపల్ సెషన్స్ డిస్ట్రిక్ జడ్జి బోయ శ్రీనివాసులు



ప్రశంసా పత్రాలు అందిస్తున్న ప్రిన్సిపల్ సెషన్స్ డిస్ట్రిక్ జడ్జి బోయ శ్రీనివాసులు

గర్మిళ్ల, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : రక్తదానం మరొకరికి ప్రాణ దానమని ప్రిన్సిపల్ సెషన్స్ డిస్ట్రిక్ జడ్జి బోయ శ్రీనివాసులు పేర్కొ న్నారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో డిస్ట్రిక్ లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ,ప్రిన్సిపల్ సెషన్స్ డిస్ట్రిక్ జడ్జి, మంచిర్యాల బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు జగన్ సహకారంతో లయన్ వి. మధుసూదన్‌రెడ్డి నేతృత్వంలో చేపట్టిన రక్తదాన శిబి రాన్ని ప్రిన్సిపల్ సెషన్స్ డిస్ట్రిక్ జడ్జి బోయ శ్రీనివాసులు ఆయన సతీమణి శ్రీదేవితో కలిసి ప్రారంభించారు. అనంతరం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెషన్స్ డిస్ట్రిక్ జడ్జి బోయ శ్రీని వాసులు మాట్లాడుతూ ప్రతి ఆరోగ్యవంతమైన వ్యక్తి ఆరు నెలలకు ఒకసారి రక్తం చేయవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని దీంతో రక్తం కొరత ఏర్పడదని తెలిపా రు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జిలు రామ్మోహన్‌రెడ్డి, సంపత్, నర్సయ్య, ఏవో రామబ్రహ్మం, సాగర్, చారి, మంజు, బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు జగన్, న్యాయ వాదులు, ఇతరులు 38 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి ప్రిన్సిపల్ సెష న్స్ డిస్ట్రిక్ జడ్జి ప్రశంసాపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో లయన్ మధుసూదన్‌రెడ్డి, వినయ్‌కుమార్, మహేందర్, రెడ్‌క్రాస్ సభ్యులు శ్రీనివాస్, కిషన్, మల్లారెడ్డి, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఈ నెల 18న బహిరంగ వేలం

చెన్నూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కత్తెర సాల గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో మహా శివరాత్రి సం దర్భంగా ఈ నెల 25 నుంచి 27 వరకు జరిగే జాతరలో దుకాణ సముదాయాలను ఏర్పాటు చేసుకునేందుకు ఈ నెల 18న బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈవో రవి, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రవికిషణ్‌లు శనివారం తెలిపారు. కొబ్బరికాయలు, పూజా సామగ్రి , పులిహోర, లడ్డు ప్రసాదం, నూనె అమ్మకం, బోనాలు చెల్లించుటకు వేలం పాట నిర్వహించబడుతుంద న్నారు. ఆసక్తి ఉన్న వారు రూ. 10 వేల డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనవచ్చని తెలిపారు.

ఎత్తిపోయని 'హుడ్కిలి'

ఆరు నెలల క్రితం ట్రాన్స్‌ఫార్మన్ నుంచి రాగి వైరు చోరీ

విద్యుత్ సరఫరా లేక నిరుపయోగంగా మోటార్లు

యాసంగికి నీరందక రైతుల అవస్థలు

6

కళ తప్పిన కలప డిపో



ఆరు నెలల క్రితం ఎత్తివేత

భీమారంలో నాలుగు దశాబ్దాల క్రితం ఏర్పాటు

తుప్పు పడుతున్న వాహనాలు

7

ఘనంగా ఫుడ్ ఫెస్టివల్



కళాశాలలో నిర్వహిస్తున్న ఫుడ్ ఫెస్టివల్

గర్మిళ్ల, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాలలోని శ్రీహర్ష డిగ్రీ కళాశాలలో ఫుడ్ సైన్స్, న్యూట్రిషన్ డిపార్టు మెంట్ ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ పల్లె భూమేష్ మాట్లాడు తూ జంక్‌ఫుడ్, ఇతర ఆహారం మానవులకు హాని కలిగి స్తున్నాయని, పోషకాలు ఉన్న పౌష్టికాహారం తీసుకోవ డం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని, మనిషి ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించగలమన్నారు. న్యూట్రిషన్ ఫుడ్ ఆరోగ్యానికి ఎంతో మేలని తెలిపారు. కాగా ఈ ఫుడ్ ఫెస్టివల్ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ అనిత ఠాకూర్, ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్ హెడ్ శ్రావణి, అధ్యాప కులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉజ్వల పాఠశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్ట్

ఆదాయం మొత్తం అనాథాశ్రమానికి

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్‌లోని ఉజ్వల ఉన్నత పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. తయారైన వంటకాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని అనాథాశ్రమానికి అందించనున్నా రు. నర్సరీ నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థు లు వివిధ వంటకాలను స్వయంగా తయారు చేశారు. తెలంగా ణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, తదితర రాష్ట్రాలకు చెందిన వంట కాలు, జ్యూస్‌లు సిద్ధం చేశారు. వాటిని ఫుడ్‌ఫెస్టివల్‌లో ప్రదర్శించారు. విక్రయించగా, 15 వేల 700ల రూపాయలు ఆర్జించారు. ఆ మొత్తాన్ని అనాథాశ్రవానికి విరాళంగా ఇవ్వనున్నా రు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, తిరుపతిరెడ్డి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు చేయూత

లక్సెట్టిపేట, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శివాలయం సమీపంలో నివా సం ఉంటున్న పద్మ లచ్చన్న అనే ఆర్య వైశ్యుడు పుట్టు నిరుపేద. తనది రెక్కాడతే డొక్కాడని నిరుపేద కుటుంబం.


ఇటీవల లచ్చన్న రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో వైద్యం చేయించు కునేందుకు స్తోమత లేకపోవ డంతో ఇంటి పట్టునే ఉంటున్నాడు. విషయం తెలుసుకున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు శనివారం తన నివాసానికి వెళ్లి పరామర్శించి నిత్యావసర సరుకులతో పాటు సుమారు 54,800 రూపాయలను వైద్య ఖర్చుల నిమిత్తం అందించి మాన వత్వం చాటుకున్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభల ఉపాధ్యక్షుడు నలుమాసు కాంతయ్య, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు చెట్ల రమేష్, ప్రధాన కార్యదర్శి నలుమాసు శ్రీనివాస్, యువజన సంఘం అధ్యక్షుడు గడ్డం వికాస్, పాల్గొన్నారు.

ఆందోళన వీడాలి

జన్నారం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : పరీక్షలంటే ఆందోళన వీడాలని, అప్పుడే పరీక్షలు అద్భుతంగా రాణిస్తారని ప్రముఖ కౌన్సిలింగ్ సైకాలజిస్టు, మోటివేషనల్ స్పీక ర్ ప్రకాష్ బానావత్ పేర్కొన్నారు. శనివా రం జన్నారం ప్రభుత్వ బాలికల పాఠశాల లోని పదవ తరగతి విద్యార్థులకు అవగా హన కల్పించారు. ప్రధానో పాధ్యాయుడు గొల్ల రామన్న, ఉపాధ్యాయులు సుధాకర్, పద్మజ, రజిత, లక్ష్మీ, కమల, కాంత, శంకర మ్మ,స్రవంతి, విజయ లక్ష్మీ పాల్గొన్నారు.


సమస్యలను పరిష్కరించాలని ఈడీకి వినతి



ఎస్టీపీపీ ఈడీకి వినతి పత్రం అందిస్తున్న రియాజ్ అహ్మద్

జైపూర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : ఎస్టీపీపీలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికు ల సమస్యలు పరిష్కరించాలని హెచ్‌ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ ఎస్టీపీపీ ఈడీ రాజశేఖర్‌రావుకు శనివారం వినతి ప త్రం అందించారు. ఆయన మాట్లాడుతూ ఎస్టీపీపీలో పనిచేస్తున్న స్టిగ్‌సంస్థ నుంచి కా ర్మికులకురావాల్సిన బకాయిలను ఇప్పించాల న్నారు. పవర్‌మేక్‌లో స్థానికులకు ఉద్యోగా లు కల్పించకుండా ఇతర రాష్ట్రాల వారికి అవ కాశాలు కల్పిస్తు న్నా రన్నారు. ప్రధానంగా ఫైర్ డిపార్టుమెంట్ లో భూనిర్వాసిత యువకులకు ఉద్యో గావకాశాలు కల్పిం చాలన్నారు. ఫైర్ డి పార్టుమెంట్‌లో తీసి వేసిన కార్మికులను ఉద్యోగాల్లోకి తీసుకోవాలన్నారు. ప్రమాదాల పై నైపుణ్యం లేని ఇంజనీర్లను నియమించ డం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నా రు. ఇంజనీరింగ్ డిపార్టుమెంట్‌లో ప్రభావిత గ్రామాల యువకులకు, పనిచేస్తున్న కార్మికు లకు ట్రైనింగ్ ఇచ్చి ఇంజనీర్లుగా ప్రమోట్ చే యాలన్నారు. హెచ్‌ఎంఎస్ శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ తిప్పారపు సారయ్య, అనిల్‌రెడ్డి, విక్రమ్ కుమార్, ప్రదీప్‌రెడ్డి, సాయికృష్ణరెడ్డి, సంపత్, నవీన్, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

దివ్యదర్శన నిలయం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న బ్రహ్మకుమారి శెట్టి

మంచిర్యాల క్రైం, ఫిబ్రవరి 15 (ఆంధ్ర జ్యోతి): దివ్య దర్శన నిలయ ప్రారం భోత్స వానికి పెద్ద సంఖ్యలో వచ్చి విజయ వంతం చేయాలని హైదరాబాద్ ఇన్‌చార్జి శెట్టి బ్ర హ్మకుమారి అన్నారు. ఈ సందర్భంగా వా రు మాట్లా డుతూ గత 30 సంవత్సరాల నుంచి బ్రహ్మకుమారి అద్దె భవనంలో ఉండ డం జరిగిందన్నారు. అందరి సహ కారంతో మంచిర్యాల పట్టణం హైటెక్ సిటీ సమీపం లో నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథులుగా డైరెక్టర్ శాంతి సరోవర్ హైద రాబాద్, రీజనల్ ఇన్‌చార్జి బ్రహ్మకుమారి కరీంనగర్, రాజయోగి బ్రహ్మకుమారి కులదీప్, రాజయోగి బ్రహ్మ కుమారి విజ యలు హాజరవుతారని, వారి పర్యవేక్షణలో కార్యక్రమం జరుగుతుందన్నారు. ఉదయం 8 గంటలకు ఐబీ నుంచి గుస్సాడి నృత్యాలతో దివ్య దర్శన నిలయం వరకు శోభయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం 10 గంటలకు దివ్య దర్శన నిలయం ప్రా రంభం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్‌రావు, డీసీసీ అధ్యక్షురాలు సురేఖ, ఏసీపీ ప్రకాష్, కమిషనర్ శివాజీ, మాజీ ఎమ్మె ల్యే నడిపెల్లి దివాకర్‌రావు, బీజేపీ నాయకులు శ్యాం సుం దర్‌రావు, జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్, రఘునాథ్ వెర్రబెల్లి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మంగిలాల్ సోమాని, మంచిర్యాల మాజీ చైర్ పర్సన్ ఉప్పలయ్య, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చైతన్య సత్యపాల్‌రెడ్డి పా ల్గొంటారని, ఈ కార్య క్రమానికి ప్రతీ ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. సమావేశంలో బ్రహ్మకుమారిలు రుచి, రాజేశ్వరి, నిర్మల పాల్గొన్నారు.

భక్తులకు అసౌకర్యం కలుగకుండా ప్రత్యేక దృష్టి సారించాలి

జైపూర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : వేలాల జాతరకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో సత్యనారాయణ పేర్కొన్నారు శనివారం వేలాల జాతర పనులను పరిశీలించారు. శివరాత్రికి భక్తులు తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున అందుకు తగిన ఏర్పా ట్లు చేయాలన్నారు. స్నానమాచరించే భక్తులకు గోదావరి నీరు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పార్కింగ్, రహదారి మార్గం పనులను ముమ్మరంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీపతి బాపురావు, వేలాల పంచాయతీ స్పెషల్ అధికారి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విద్యాసాగర్‌రావు, కార్యదర్శి రాకేష్ పాల్గొన్నారు.

మొక్కలు నాటిన మాజీ ఎమ్మెల్యే

నస్పూర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : మాజీ ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టిన రోజు (ఈ నెల 17న) సందర్భంగా నస్పూర్‌లోని బీఆర్‌ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ఆధ్వర్యంలో శనివా రం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా దివాకర్‌రావు మాట్లా డుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ముక్కోటి దేవత ల ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాల న్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్‌రావు, నస్పూర్ పట్టణ పార్టీ అధ్య క్షుడు అక్కూరి సుబ్బ య్య, కార్యదర్శి మెరుగు పవన్ కుమార్, నాయకులు వంగ తిరుపతి, అన్నపూర్ణ, అత్తి సరోజ, రామస్వామి, జనార్ధన్, గోగుల రవీందర్‌రెడ్డి, తిరుపతి, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

విశ్వశాంతి మహాయాగం ప్రారంభం...

తొలి రోజు గణపతి పూజ...

నస్పూర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : లోక కళ్యాణం కొరకు తలపెట్టిన శ్రీ వైష్ణవ అయుత చండీ అతిరుద్రం శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ నేతృత్వంలో నస్పూర్‌లో విశ్వశాంతి మహాయాగ మహోత్సవం శనివారం ప్రారంభమైంది. 86వ విశ్వ శాంతి మహాయాగ మహోత్సవంలో భాగంగా తొలిరోజు మహా గణపతి పూజ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. గణ పతి పూజ, శుద్ధిపుణ్యాహవాచనం, పంచగవ్యప్రాశన, ఋత్విక్ వరుణ , గో సహిత యాగశాల ప్రవేశం, అఖండ జ్యోతి, స్థాపన, యాగశాల సంస్కారాలు, మాతృకాపూజ, మంటపారాధనలు, వాస్తు హోమం, ప్రధాన మంటపారాధనలు, ప్రధాన కలశ స్థాప న, అగ్ని మథన, ధ్వజారోహణం కార్యక్రమాలు జరిగాయి. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు పూజల్లో పాల్గొన్నారు. పట్టణంలో 16 రోజుల పాటు మార్చి 2వ తేదీ వరకు యాగ కార్యక్రమాలు జరుగనుండడంతో నస్పూర్ పట్టణం ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఆదివారం ఉదయం గణపతి, లక్ష్మి గణపతి, సూర్య హోమాలు, సాయంత్రం గణపతికి లక్ష గరికార్చన, శ్రీ సిద్ధి బుద్ధి సమేత వరసిద్ధి వినాయక కళ్యాణ మహోత్సవం జరుగనుంది.

కుల గణన రీసర్వే వెంటనే చేపట్టాలి

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రం లో కుల గణన రీసర్వేను వెంటనే చేపట్టాలని బీసీ జేఏసీ నాయ కులు పేర్కొన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ కుల జన గణనలో లోపాలున్నాయన్నారు. సర్వేలో అనేక లోపాలు ఉన్నాయని, ఇది బీసీ ప్రజానీకానికి చాల ప్రమా దకరమన్నారు. రాష్ట్రంలో ఆధార్‌కార్డుల్లో ఉన్న బీసీ ప్రజల రిపో ర్టు ప్రకారం ఏ మాత్రం ఈ సర్వే రిపోర్టు సరి తూగడం లేద న్నారు. రాష్ట్రంలో అగ్రవర్ణాలు గత పది సంవత్సరాల క్రితం చేసి సకల జనుల సర్వేలో 8 శాతం ఉంటే ఈ రిపోర్టులో 15 శాతం చూపెట్టడం బీసీ ప్రజలను మోసగించడమే అవుతుందన్నారు. వెంటనే రీ సర్వేచేపట్టాలన్నారు. కార్యక్రమంలో నాయకు లు వ డ్డేపల్లి మనోహర్,వెంకటయ్య, మధుసూదన్‌రావు, గణేష్, నరేష్, సమ్మయ్య,మల్లేష్, నాగరాజు, విజయ్, వెంకటేశ్వర్‌గౌడ్, లతీఫ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని గెలిపించండి

● ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్ని కల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఊట్కూరి నరేందర్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాన కొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ శ్రేణులు, పట్టభద్రులకు పిలుపు నిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వి.నరేందర్‌రెడ్డి తరపున ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం అల్గునూర్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో పట్టభద్రుల దశదిశ పేరిట నిర్వహించిన మానకొండూర్ నియో జకవర్గస్థాయి పట్టభ ద్రుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ అధి కారం లోకి వచ్చి ఎన్నో మంచి పనులు చేసిందని, రెండు లక్షల రుణమాఫీ 90శాతం మందికి వర్తింపజేసిందని అన్నారు. ఇప్పుడు పార్టీ అధికా రంలో ఉన్నందున కాంగ్రెస్ అభ్యర్థిని తప్పకుండా గెలిపించు కోవా లన్నారు. పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదగోని లక్ష్మీనారాయణగౌడ్ ఉన్నారు.

కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి

● రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్



సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్

భగత్‌నగర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): పట్టభద్రులు, ఉపాధ్యా యుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధిచెప్పాలని రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ పిలుపునిచ్చారు. శనివారం కరీంనగర్‌లో ఆయన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొంరయ్యలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలి పించాలని కోరారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయి రేవంత్‌రెడ్డి ఫ్ర స్టేషన్‌లో ఉన్నాడన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రధాని మోదీ సామాజికవర్గం గురించి మాట్లాడే స్థాయి లేదన్నారు. సమావేశం లో బీజేపీ ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, పట్టభద్రు ల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, మాజీ మేయర్లు శంకర్, వై సునీల్ రావు, జిల్లా ప్రధానకార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాడ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా

నాగరాజు, డీఈఈ



ఆంధ్రజ్యోతి: రానున్న వేసవి కాలంలో సిర్పూరు నియోజకవర్గంలో కరెంటు సరఫరాలో అంతరాయం లేకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

డీఈఈ: వేసవి కాలంలో కరెంటు సరఫరాలో అంతరాయం లేకుండా ఉండేందుకు ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేశాం. గతేడాది ఏర్పడిన సమస్యలు గుర్తించాం. ఆ సమస్యలు తలెత్తకుండా తీసుకోవల్సిన చర్యలపై సిబ్బందికి సూచనలు చేశాం.

ఆంధ్రజ్యోతి: కంచలేని ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ప్రమాదాలు చోటు చేసుకోకుండా తీసుకుంటున్న చర్యలు ఏంటి?

డీఈఈ: సిర్పూరు నియోజకవర్గంలో కంచలేని ట్రాన్స్‌ఫార్మర్ల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఉన్నతాధికారుల సూచనల మేరకు ఏడు మండలాల్లో రక్షణ చర్యలు చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: వేసవిలో డిమాండ్‌కు సరిపడా విద్యుత్ సరఫరాకు తీసుకుంటున్న చర్యలు ఏంటి?

డీఈఈ: ప్రస్తుతం వేసవి ఎండలు ముదురుతున్నందున ఉక్కపోతకు కరెంట్ డిమాండ్ పెరిగింది. తగిన విధంగా విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటున్నాం.

- కాగజ్‌నగర్ టౌన్, ఆంధ్రజ్యోతి

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి



చెన్నూరులో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

చెన్నూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం చెన్నూరులోని రాజీవ్‌రోడ్డు, ఓల్డ్ బస్టాండ్, గ్రంథాలయం వీధి, ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డులో బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల వద్దకు వెళ్లి బీజేపీ బలపరుస్తున్న అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్, పట్టణాధ్యక్షుడు జాడి తిరుపతి, నాయకులు రాపర్తి వెంకటేశ్వర్, శ్రీపాల్, శివకృష్ణ, వంశీ, వెంకటేష్, సాయికృష్ణ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లా ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరుస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిల గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు గోపతి రాజయ్య పిలుపునిచ్చారు. శనివారం దండేపల్లిలో బిజేపి పార్టీ కార్యలయంలో పార్టీ నాయకులు,కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్, సురేందర్, కిషన్, మల్లేష్, శ్రీనివాస్, రాకేష్ పాల్గొన్నారు.

తాండూర్ (ఆంధ్రజ్యోతి): బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిని గెలిపించాలని బీజేపీ బెల్లంపల్లి అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి క్యాతం వెంకట రమణ పట్టుభద్రులకు పిలుపునిచ్చారు. శనివారం తాండూర్‌లో నిర్వహిం చిన ఎన్నికల వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు భరత్‌కుమార్, మండల ఎన్నికల సహా కన్వీనర్, న్యాయవాది సంగీత, జిల్లాఅధికార ప్రతినిధి శ్రీకృష్ణదేవరాయలు, సభ్యులు విజయ్‌కుమార్, చిరంజీవి, కమల, కుమార్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



అతిథులను ఆహ్వానిస్తున్న విద్యార్థులు

మందమర్రిటౌన్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): క్రీడలతోనే ఆరోగ్యం, మానసిక ఉల్లాసం లభిస్తుందని మందమర్రి మున్సిపల్ కమిషనర్ రాజలింగు తెలిపారు. శనివారం పట్టణంలోని కార్మెల్ పాఠశాలలో శనివారం నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవానికి ఆయన హాజరై క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరించారు. క్రీడా జెండా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. విద్యార్థి దశలో విద్యపై దృష్టి సారించాలని , రానున్న పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి కార్మెల్ పాఠశాలకు మంచి పేరు తీసుకువాలన్నారు. విద్యతో పాటు క్రీడలకు కూడా పాఠశాల నిర్వహకులు పెద్దపీట వేయడం గొప్ప విషయమని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వహకుడు జోలి ఫాదర్, విద్యార్థులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

మందమర్రిటౌన్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : రామకృష్ణపూర్ ఏరియా ఆసుపత్రి వద్ద నివాసం ఉంటున్న అట్కపురం రాజం రాజేశ్వరి అనే వృద్ద దంపతులకు శనివారం మందమర్రి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు దాసరి శ్రావన్‌కుమార్ ఆధ్వర్యంలో మందమర్రి సీఐ శశిదర్‌రెడ్డి నిత్యావసర సరుకులు అందజేశారు. రాజంకు ఒక చేయి లేదని, రాజేశ్వరి పక్షవాతంతో మంచం పట్టిందని,వారి కుమారుడు ఇటీవల ప్రమాదంలో మృతిచెందాడనే విషయం తెలుసుకున్న హోంగార్డు శ్రావణ్‌కుమార్ నిత్యావసర సరుకులు, రూ. 8 వేల ఆర్థికసహాయం అందిం చినట్లు సీఐ మాట్లాడుతూ తమ పోలీస్‌స్టేషన్‌లో విదులు నిర్వహిస్తున్న హోంగార్డు శ్రావణ్‌కుమార్ వృద్ద దంపతులకు ఆర్థిక సహాయం చేయడం ఆనందంగా ఉందన్నారు.

'చలో విద్యుత్ సౌధ'కు తరలిరావాలి

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఈ నెల 20న చేపట్టనున్న చలో విద్యుత్ సౌధ కార్యక్రమానికి తరలిరావాలని ఆర్టిజన్ కార్మికుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు మారుతి కోరారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఈ కార్యాలయం ఆవరణలో శనివారం చలో విద్యుత్ సౌధకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 వేల మంది ఆర్టిజన్ కార్మికులను విద్యార్హత మేరకు సబ్ ఇంజనీర్లు, జూనియర్ అసిస్టెంట్లు, జేఎల్ఎం, ఆఫీస్ సబ్ ఆర్డినేటర్‌గా కన్వర్షన్ చేయాలి డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకు చేపడుతున్న చలో విద్యుత్ సౌధను విజయవంతం చేయా లని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు శ్రీనివాస్, ఏకాంబరం, ప్రేంకుమార్, శ్యాంరావు, సతీష్, మధు తదితరులు పాల్గొన్నారు.

యాసంగి పంట వివరాలు నమోదు

పెంచికలపేట, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లోడ్‌పల్లి గ్రామంలో శనివారం ఏఈఓ శ్రీవిద్య క్షేత్రస్థాయిలో యాసంగి పంటల వివరాలు నమోదు చేశారు. రైతు వివరాలు, సర్వే నంబర్, ఎన్ని ఎకరాలలో పంట సాగు వివరాలు నమోదు చేసుకున్నారు. ప్రతి ఒక్కరూ పంటల సాగు వివరాలు నమోదు చేసుకోవాలని, లేకుంటే పంట అమ్ముకునే సమయంలో ఇబ్బందులు ఎదురవుతాయని ఏఈవో సూచించారు.

ఎత్తిపోయని 'హడ్కిలి'



పెన్‌గంగలో పుష్కలంగా ఉన్న నీరు

వృథాగా ఉన్న హడ్కిలి ఎత్తిపోతల పథకం

- ఆరు నెలల క్రితం ట్రాన్స్‌ఫార్మన్ నుంచి రాగి తీగ చోరీ
- విద్యుత్ సరఫరా లేక నిరుపయోగంగా మోటార్లు
- యాసంగి పంటలకు నీరందక రైతుల అవస్థలు

సిర్పూరు(టి), ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): అధికారులు పట్టించుకోక పోవడంతో హడ్కిలి ఎత్తిపోతల పథకంగా నిరుపయోగంగా మారింది. సిర్పూరు(టి) అంతర్రాష్ట్ర సరిహద్దున గల పెన్‌గంగాపై 50 ఏళ్ల క్రితం ఎత్తి పోతల పథకాన్ని ప్రారంభించారు. నాలుగు వెయ్యి హెచ్‌పీ మోటార్లతో నీటిని ఎత్తిపోశారు. ఈ నీటితో హడ్కిలి, జక్కాపూర్, నవేగాం గ్రామాల్లోని రైతులకు సాగు నీరు అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ నీటితో ఏటా రెండు పంటలను పుష్కలంగా నీరు అందింది. దీని కింద సుమారు 1,500 ఎకరాల్లో వరి, కంది, శనగ పంటలు సాగువుతోంది. ఇందులో వరి 600 ఎకరాల్లో సాగు చేస్తుంటారు. మిగతా 900 ఎకరాల్లో కంది, శనగ పంట వేస్తారు. గతేడాది ఈ పథకానికి విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్ నుంచి ఆరు నెలల క్రితం రాగి తీగను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. దీంతో అప్పటి నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీనిపై అధికారులు పోలిసులకు ఫిర్యాదు చేసినా ఇప్పటికీ చోరీకి పాల్పడిన వ్యక్తులను గుర్తించలేదు. దీంతో వానాకాలంలో పక్కనే పెన్‌గంగ ఉన్నప్పటికీ వర్షాధారంపైనే ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది.

పెన్‌గంగాలో నీరున్నా..

సిర్పూరు(టి) మండల కేంద్రంలో అంతరాష్ట్ర సరిహద్దు గల హడ్కిలి లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసిన పెన్‌గంగాలో ప్రస్తుతం యాసంగికి సరిపడా నీరు ఉంది. కాని ఎత్తిపోతల కోసం ఏర్పాటు చేసిన నాలుగు మోటర్లు నడిచేందుకు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరుగలేదు. దీంతో మోటార్లు అలంకారప్రాయంగా మారాయి. ఈ యాసంగిలో బావులు, బోర్లు ఉన్న రైతులు సుమారు 500 ఎకరాల్లో వరి పంట వేశారు. అవకాశం లేని రైతులు భూములను సాగు చేయడం లేదు. దీంతో వెయ్యి ఎకరాల్లో యాసంగి పంట సాగు చేయడం లేదు. అధికారులు స్పందించి విద్యుత్ పునరుద్ధరిస్తే కనీసం ఆరు తడి పంటలు వేసేందుకు అవకాశం ఉంటుందని రైతులు చెబుతున్నారు.

విద్యుత్ సరఫరా లేక..: అబ్దుల్ రషీద్, లిఫ్ట్ఇరిగేషన్ చైర్మన్



హడ్కిలి లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద ఏర్పాటు ట్రాన్స్‌ఫార్మర్ నుంచి రాగి వైరు చోరీ జరుగడంతో విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. కరెంట్ లేకపోవడంతో మోటర్లు నిరుపయోగంగా మారాయి. దీంతో యాసంగి పంటలకు నీరు అందడం లేదు. ప్రభుత్వం స్పం దించి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తే మోటర్లు నడిచే అవకాశం ఉంది.





రెండో పంటలు వేయక బీడుగా మారిన భూములు, చోరీకి గురైన ట్రాన్స్‌ఫార్మర్

నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలి

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఎమ్మెల్సీ ఎన్నికల విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయా భవన సమావేశ మందిరంలో ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాటించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా విధులు నిర్వహించాలన్నారు. జిల్లాలో పట్టభద్రుల శాసన మండలి సభ్యుల ఎన్నికకు 40 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ శాసన మండలి సభ్యుల ఎన్నికల కొరకు 18 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరగనున్న పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత బ్యాలెట్ బా క్సులను పోలింగ్ కేంద్రం నుంచి స్ట్రాంగ్‌రూంకు అక్కడ నుంచి కరీంనగర్ తరలించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి ఆర్డీవోలు శ్రీనివాసరావు, హరికృష్ణ, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

అటవీ టోల్‌గేట్‌ల ఏర్పాటు

చెన్నూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : చెన్నూరు అటవీ డివిజన్ పరిధిలో రెండు అటవీ టోల్‌గేట్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ఎఫ్ఆర్‌వో శివకుమార్ పేర్కొన్నారు. శనివారం చెన్నూరు ఫారెస్టు డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అడవుల సంరక్షణతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం వాహనదారుల నుంచి త్వరలో ఫారెస్టు టోల్ వసూలుకు నిర్ణయించామన్నారు. చెన్నూరు అటవీ డివిజన్ పరిధిలోని పారుపల్లి, కిష్టంపేట వద్ద ఏర్పాటు చేయనున్న టోల్ గేట్‌ల మీదుగా రాకపోకలు సాగించే వాహనాలకు రుసుమువసూలు చేయనున్నామని తెలిపారు. భారీ వాహనాలకు రూ. 200, ఫోర్ వీలర్‌కు రూ. 50, త్రీ వీలర్‌కు రూ. 30 వసూలు చేసేందుకు నిర్ణయించామని తెలిపారు. ఫాస్టాగ్‌ను సైతం ఏర్పాటు చేసేందుకు నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. ఫాస్టాగ్ లేని వారికి రశీదు ఇవ్వనున్నామని తెలిపారు. టోల్‌గేట్‌ల ఏర్పాటు ద్వారా కలప అక్రమ రవాణా పూర్తిగా నిరోధించే అవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో డిప్యూటి రేంజర్ ప్రభాకర్, ఎఫ్ఎస్‌వో చంద్రమౌళి పాల్గొన్నారు.

గోపాల్‌నగర్ శివారులో పులి సంచారం



అటవీ అధికారులు గుర్తించిన పులి పాదముద్రలు

తాండూర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : కొద్ది రోజులుగా బెల్లంపల్లి పరిధిలోని అడవుల్లో పులి సంచారం అధికమైంది. కన్నాల, మాదారం, అంకుశం అడవుల్లో పులి సంచరించిన విషయం తెలిసిందే. తాజాగా తాండూర్ మండలం గోపాల్‌నగర్ గ్రామ శివారులోని అడవిలో పులి సంచరిస్తున్నట్లు అటవీ శాఖ బీట్ ఆఫీసర్ గోపికృష్ణ నిర్ధారిం చడం ఆందోళనకు గురి చేస్తోంది. స్థానికంగా ఉన్న మంచినీటి బావి వద్ద పులి పాద ముద్రలను అధికారులు గుర్తించారు. పులి సంచారం నేపథ్యంలో రైతులు, స్థానికులు అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారులు సూచించారు. అలాగే రేచిని, అచ్చలా పూర్, బీమిని గ్రామాలకు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

పోస్టర్లు విడుదల

వాంకిడి, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జైతావన్ బుద్ధ విహార్‌లో మార్చి 3 నుంచి 7వరకు నిర్వహంచనున్న శ్రామినేర్ దీక్ష శిబిర్ పోస్టర్లను శనివారం భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మహారాష్ట్రలోని నాగపూర్ కు చెందిన బౌద్ధ గురు బాదంతే భిక్షు ధమ్మ సారతి బృందం ఆధ్వర్యంలో ఏడు రోజుల పాటు దీక్ష శిబిరం కొనసాగుతుందన్నారు. సాధన, ఏకాగ్రత, నిష్ట నియమాలతో బుద్ధుడు చూపిన మార్గం అనుసరించాలని తెలియజేసేందుకే ఈ శిబిరం నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో బీఎస్ఐ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహోల్‌కార్, మండల అధ్యక్షుడు జైరాం ఉప్రె, అంబెద్కర్ యువజన సంఘం నాయకులు హంసరాజ్ దుర్గె, విలాస్, రాజెంద్ర ప్రసాద్, దుర్గం సందీప్, రోషన్, విజయ్‌ఉప్రె, దుర్గం శ్యాం రావు, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

నివేదిక అందజేయాలి



కాగజ్‌నగర్‌లో వివరాలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): అస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ కార్యక్రమంలో భాగంగా చేపట్టాల్సిన పనుల అంచనాలతో నివేదిక రూపొందించి అందజేయాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ కార్యక్రమంలో భాగంగా చేపట్టాల్సిన అభివృద్ధి సంబంధిత అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పిఏషనల్ డిస్ట్రిక్ట్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.3 కోట్ల నిధులతో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో పాఠశాలలు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణం, యువత, నిరుద్యోగ యువకులకు శిక్షణ ఇచ్చేందుకు స్కిల్డ్ యూనిట్ సెంటర్ ఏర్పాటు, మారుమూల గ్రామాలకు అంబులెన్స్ సర్వీస్, అనిమల్ బర్త్ సెంటర్, గురుకుల పాఠశాలలో శుద్ధమైన తాగునీరు అందించేందుకు ఆర్‌వో ప్లాంట్ ఏర్పాటు అంచనాలతో నివేదిక రూపొందించాలని సూచించారు. సమర్పించిన నివేదికకు అవసరమైన అనుమతులు పొందాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసిన తరువాత పనులను ప్రారం భించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అవసరమైన ప్రాంతాలలో పనుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. సమావేశంలో జిల్లా సంక్షేమాధికారి భాస్కర్, ఎస్సీ అభివృద్ధి అధికారి సజీవన్, డీఈవో గమనియల్, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి సురేష్, మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను వసూళ్లు వేగవంతం చేయాలి

కాగజ్‌నగర్, (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో ఆస్తి పన్ను వసూళ్ల వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో చేపడుతున్న ఆస్తి పన్ను వసూలు కార్యక్రమాన్ని శనివారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆస్తి పన్ను వసూళ్లను సిబ్బంది నిర్లక్ష్యం చేయకూడద న్నారు. ప్రజలు కూడా ఆస్తి పన్నులు సకాలంలో చెల్లించాలని కోరారు. అనంతరం మండలంలోని నజ్రూల్‌నగర్ క్యాంపు3లోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. పెండింగ్ పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ అంజయ్య, మేనేజర్ క్రాంతి, ఆయా శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.

బొగ్గు ఉత్పత్తి సాధనలో ఉద్యోగులు ముందుండాలి



డైరెక్టర్ సూర్యనారాయణను సన్మానిస్తున్న అధికారులు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): లక్ష్యం మేరకు బొగ్గు ఉత్పత్తి సాధనలో ఉద్యోగులు ముందుండాలని డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్‌వీ సూర్యనారాయణ అన్నారు. శ్రీరాంపూర్‌లోని జీఎం కార్యాలయంలో ఇన్‌చార్జి జీఎం టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆయనను అధికారులు, కార్మిక నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విధుల్లోకి వచ్చిన సమయం నుంచి ప్రతి నిమిషాన్ని వినియోగించుకోవాలన్నారు. సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఇన్‌చార్జి జీఎం టి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉత్పత్తి లక్ష్య సాధనలో ఏరియాను ముందుంచడంలో సూర్యనారాయణ పాత్ర అమోఘ మన్నారు. జీఎంగా పనిచేసి డైరెక్టర్‌గా పదోన్నతి పొందడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం సత్యనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు కె. వెంకటేశ్వర్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, ఇందారం ఓసీపీ పీవో ఏవీ రెడ్డి, ఏజెంట్లు రాజేందర్, వెంకటేశ్వర్లు, డీజీఎంలు చిరంజీవులు, ఆనంద్ కుమార్, రాజేశ్వర్, శిరీషారెడ్డి, సెక్యూరిటీ అధికారి జక్కారెడ్డి పాల్గొన్నారు. ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) సూర్యనారాయణను సన్మానించగా, యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముష్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా పాల్గొన్నారు. సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సూర్యనారాయణను సన్మానించారు. ఎస్సీ లైజన్ అధికారి కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు



మాట్లాడుతున్న బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్

రెబ్బెన, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మహిళలు కుటుంబానికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని సింగరేణి బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం శ్రీనివాస్ అన్నారు. ఖైరిగూడ ఉపరితల గని వద్ద శనివారం మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్‌లకు పదోన్నతులు, హోదా గల ఉద్యోగాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జీఎం మాట్లాడారు. సింగరేణి సంస్థలో మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లు ఎంచుకున్న డిసిగ్నేషన్ల ఉద్యోగాల అనుగుణంగా తగిన శిక్షణ అందించనున్నామని చెప్పారు. తర్వాత సంబంధిత ఉద్యోగాలకు పంపించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సింగరేణిలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం కె రాజమల్లు, పీవో ఎం నరేందర్, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్ కుమార్ బెహరా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, డీవైపీఎం వేణు, సీనియరల్ పర్సనల్ అధికారి ఎం శ్రీనివాస్, ఏఐటీయూసీ నాయకుడు మారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి సమాచారం

కనీస పెన్షన్ రూ. 10వేలు ఉండాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): రిటైర్డ్ కార్మికులకు కనీస పెన్షన్ 10 వేల రూపాయలు ఉండేలా పాలకులు చర్యలు తీసుకోవాలని బీఎంఎస్ బొగ్గు పరిశ్రమల ఇన్‌చార్జి కొత్తకాపు లక్ష్మారెడ్డి అన్నారు. అఖిల భారతీయ కథాన్ మజ్దూర్ సంఘ్ (ఏబీకేఎంఎస్-బీఎంఎస్) 19వ వార్షిక సభలు మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఈ నెల 13, 14 తేదీల్లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ఆయా బొగ్గు సంస్థల్లో ప్రభుత్వాలు భాగస్వాములుగా ఉన్నప్పటికీ కార్మికులకు మేలు జరగడం లేదన్నారు. కేవలం నామమాత్రంగా వ్యవహరిస్తూ నష్టం చేకూరుస్తున్నారన్నారు. సీఎంపీఎఫ్‌ను ప్రక్షాళన చేయాలని, అవినీతిపై విచారణ జరిపించాలన్నారు. సంస్థల్లో పర్మనెంట్ కార్మికులను తగ్గించవద్దన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలన్నారు. గనుల్లో జీరో ప్రమాదాలు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. రిటైర్డ్ కార్మికులకు కనీస పెన్షన్ 10 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. వైద్య సదుపాయాలు, ప్యానల్ హాస్పిటల్స్‌ను పెంచాలన్నారు. ఆయా సమస్యలపై తాము దశలవారీగా ఉద్యమిస్తామని, కార్మికులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీకేఎంఎస్ ఉప ప్రధాన కార్యదర్శి సురేంద్ర కుమార్ పాండే, ఎస్‌సీఎంకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్ రెడ్డి, దేశంలోని 10 బొగ్గు సంస్థలు, సీఎంపీఈఐఎల్, నైవేలి, తదితర సంస్థల నుంచి 800 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

భీమిని, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వీగాం ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు సుప్రజ పీపుల్ ఫర్ పీపుల్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షుడు జనగామ అభిలాష్, ప్రధాన కార్యదర్శి కాంటేవాడ నగేష్ కుమార్ పాల్గొన్నారు.

పోస్టర్ల విడుదల

తాండూర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ ఈ నెల 20న చేపట్టిన ఛలో హైద్రాబాద్ కార్యక్రమం పోస్టర్లను శనివారం మండలంలోని మాదారం గ్రామంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు విడుదల చేశారు. రెడ్డి చరణ్,రాజు, లక్ష్మీ, నాందేవ్ పాల్గొన్నారు.

ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సులో స్థానం

చెన్నూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సులో చెన్నూరుకు చెందిన ఏల్పుల పోచం స్థానం సాధించాడు. మాస్టర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ చేసిన పోచం భారతదేశం మొత్తం తిరిగి చిత్రకళ ద్వారా ప్రాచీన ప్రస్తుత వారసత్వ సంపదను, ప్రకృతిలో ఉన్న పరిస్థితులను లైవ్ డ్రాయింగ్ చిత్రకళ ద్వారా అధ్యయనం చేయడంతో ఆయనకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సులో చోటు లభించింది. శనివారం హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ కార్యాలయంలో ఆయన అవార్డును అందుకున్నారు.

కార్యవర్గం ఏర్పాటు

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాలలోని టీఎన్‌జీవో భవన్‌లో టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో జిల్లా పంచాయతీ కార్యదర్శుల జిల్లా ఫోరం పునర్వ్యవస్థీకరణ చేపట్టారు. పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులుగా పూదరి నరేందర్, ప్రధాన కార్యదర్శిగా లకావత్ శ్రీనివాస్‌నాయక్, అసోసియేట్ అధ్యక్షులుగా తాజ్, శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మధు, వర ప్రసాద్, సుజాత, జాయింట్ సెక్రటరీలుగా వంశీకృష్ణ, రాజశేఖర్, శ్రీవిద్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కృష్ణమూర్తి, ఆఫీస్ సెక్రటరీగా వెంకటరమణ, స్పోర్ట్స్ సెక్రటరీగా అభిలాష్, ఈసీ మెంబర్లుగా కిరణ్, కల్పన, మధు, శ్రీనివాస్‌రెడ్డిలను ఎన్నుకున్నారు.

కళ తప్పిన కలప డిపో

నిత్యం అధికారుల రాకపోకలు, పట్టుకున్న వాహనాలు, కలప, వేలం పాటలు. ఇలా భీమారం కలప డిపో ఆరు నెలల క్రితం వరకు ఓ వెలుగు వెలిగింది. కానీ ప్రస్తుతం కళ తప్పింది. పుచ్చిపోతున్న కలప, తుప్పు పడుతున్న వాహనాలు, శిథిలావస్థకు చేరుతున్న డిపోలోని భవనాలతో బోసిపోయి కనిపిస్తోంది. జిల్లాకు ఒకటే కలప డిపో ఉండాలని ఉన్నతాధికారులు నిబంధనలతో భీమారంలో ఉన్న కలప డిపోను ఎత్తివేశారు. ఇక్కడ ఉన్న కలపను జన్నారం అటవీ ప్రాంతానికి తరలించి ఇప్పటికే వేలం వేశారు.

– భీమారం, ఆంధ్రజ్యోతి



శిథిలావస్థలో ఉన్న కలప డిపో భవనాలు

కలప అమ్మకాల్లో ఓ వెలుగు వెలిగిన భీమారంలోని అటవీ శాఖ కలప డిపోను ఆరు నెలల క్రితం ఎత్తివేశారు. 1986 ప్రాంతంలో మంచిర్యాల అటవీ డివిజనల్‌లోని భీమారంలో ప్రభుత్వం అటవీ శాఖ ద్వారా కలప డిపోను ఏర్పాటు చేసింది. చెన్నూరు, కోటపల్లి, బెల్లంపల్లి, వేమనపల్లి ప్రాంతాల్లోని టేకు ప్లాంటేషన్‌లను తొలగించి ఈ డిపోకు తరలించేశారు. ప్రజల అవసరాల కోసం ప్రతి నెల వేలం పాటలు నిర్వహించి లక్షలాది రూపాయల విలువైన కలప విక్రయించే వారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పేరు గాంచిన భీమారం, జన్నారం డిపోల్లో హైద్రాబాద్‌తో పాటు ఆంధ్రప్రదేశ్ నుంచి పెద్ద ఎత్తున కాంట్రాక్టర్లు వచ్చి కలపను కొనుగోలు చేసే వారు. 15 ఏళ్ల నుంచి ఆశించిన స్థాయిలో కలప రాకపోవడంతో డిపో సిబ్బందిని ఉన్నతాధికారులు ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారు. భీమారం అటవీ ప్రాంతానికి బాధ్యుడుగా ఉన్న సెక్షన్ ఆఫీసర్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు.

జిల్లాలో పట్టుబడిన కలపను డిపోకు తరలించి వేలం పాట నిర్వహించే వారు. గతంలో 20 వేల మీటర్ల కలపను విక్రయించిన అటవీశాఖ ప్రస్తుతం తక్కువ స్థాయిలోనే వేలం పాట నిర్వహిస్తుంది. డిపోలో కొనుగోలు చేసిన కలప కన్నా హమాలీ, రవాణా ఖర్చులు అధికం కావడంతో కొన్ని నెలలుగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల కలప కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. దీంతో ఆశించిన స్థాయిలో లాభాలు రావడం లేదు. నూతన జిల్లాలు ఏర్పాటు కావడంతో జిల్లాకు ఒకటే కలప డిపో ఉండాలని ఉన్నతాధికారులు నిబంధనలు విధించడంతో భీమారంలో ఉన్న కలప డిపోను ఎత్తివేశారు. ఇక్కడ ఉన్న కలపను జన్నారం అటవీ ప్రాంతానికి ఇప్పటికే వేలం వేశారు. మిగిలిన 75 శాతం కలపను తరలించగా మిగిలిన కలపను సైతం జన్నారం అటవీ డిపోకు తరలిస్తున్నారు. అలాగే వాహనాలు ఎక్కువ కాలం ఉండడంతో తుప్పు పట్టిపోతున్నాయి.

ప్రభుత్వ ఆదాయానికి గండి..

భీమారం కలప డిపో ఎత్తివేతతో ఆరు నెలలుగా ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. అటవీశాఖాధికారులు పలు సందర్భాల్లో దాడులు చేసి పట్టుకున్న కలప గానీ, వాహనాలను గానీ ఇక్కడి డిపోకే తరలించే వారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతి నెల వాటికి వేలం పాట నిర్వహించే వారు. వేలం పాటతో డిపోకు ఆదాయం వచ్చేది. దాంతో డిపో నిర్వహణకు ఉపయోగపడేది. కానీ డిపో ఎత్తేసాక వాహనాలతో పాటు కొంత కలప కూడా అలానే ఉండిపోతోంది. కర్ర ను జన్నారానికి తరలిస్తుండగా వాహనాలు మాత్రం అలానే తుప్పు పడిపోతున్నాయి.


భీమారం కలప డిపోలో పట్టుబడిన వాహనాలు

పట్టుకున్న వాహనాలు ఇక్కడికే

జిల్లా వ్యాప్తంగా విలువైన టేకు కలప రవాణా చేస్తూ పట్టుబడిన వాహనాలను అధికారులు ఈ డిపోకే తరలిస్తున్నారు. దాదాపు 20 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ డిపోలో పార్కింగ్‌కు ఇబ్బంది ఉండదని ఇక్కడికి తరలిస్తుండగా ఇప్పటికే వాహనాలను వేలం పాట ద్వారా స్ర్కాప్ వ్యాపారులు కొనుగోలు చేశారు. ఇంకా సుమారు 100 వాహనాలు అమ్మకానికి ఉన్నాయి. డిపో తరలించేందుకు ప్రతిపాదనలు పంపాలని జిల్లా ఉన్నతాధికారులకు ఉత్తర్వులు అందాయి. భీమారం నుంచి దాదాపు 100 కిలోమీటర్లదూరంలోని జన్నారానికి ఇక్కడి టేకు కలపను తరలించేందుకు ఎంత ఖర్చవుతుందనేది అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా డిపో ఎత్తివేత విషయంపై డిప్యూటి రేంజ్ ఆఫీసర్ రత్నాకర్‌రావును ఫోన్‌లో వివరణ కోరగా భీమారం మండల కేంద్రంలో ఉన్న కలప డిపోలో ఉన్న కలప పట్టుబడ్డ వాహనాలు ఇప్పటికే స్ర్కాప్‌గా మారిపోతున్నాయని ఉన్నతాధికారులకు సమాచారం అందించాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డిపోలో ఉన్న కలపతో పాటు వాహనాలను త్వరలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జన్నారం డిపోకు తరలిస్తామని పేర్కొన్నారు.

ఎట్టకేలకు.. ఎల్‌ఆర్‌ఎస్‌కు ప్రభుత్వం యోచన

(5వ పేజీ తరువాయి)

వన్ టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్)ను అమలు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఇందులో భాగంగా 2020లో ఇచ్చిన ఉత్తర్వుల్లో పేర్కొన్న మొత్తంలో నుంచి 25 శాతం రాయితీ ఇవ్వడం ద్వారా ఓటీఎస్ అమలు చేసేందుకు నిర్ణయించింది. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నవి మినహా మిగిలిన వాటికి సంబంధించి మార్గదర్శకాలను త్వరలో విడుదల చేయనున్నట్లు సమాచారం. అయితే అక్రమ రిజిస్ట్రేషన్ల వల్ల ప్రభుత్వం పెద్ద మొత్తంలో ఆదాయం కోల్పోతుండగా, తాము ఒక్కో డాక్యుమెంట్‌కు కనీసం రూ. 30వేలు చెల్లించాల్సి వస్తుందనే భావనలో రియల్టర్లు ఉన్నారు. ఓ వైపు తమ జేబులు ఖాళీ అవుతుండగా, మరోవైపు ఆ సొమ్ము ప్రభుత్వ ఖజానాకు సైతం చేరడంలేదు. మధ్యలో అధికారుల జేబులు నిండుతున్నాయనే అభిప్రాయాలు ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఓటీఎస్‌కు అవకాశం కల్పిస్తే ఒక్కో ప్లాటు పై 75 శాతం ప్రభుత్వానికి వెళ్లనుండగా, తమకూ కొంత మొత్తం కలిసి వస్తుందని రియల్టర్లు భావిస్తున్నారు. తద్వారా వినియోగదారులపైనా భారం తప్పుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

పెండింగులో వీఎల్టీ దరఖాస్తులు...

గత ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ ప్రకటించక ముందు ఖాళీ స్థలాలకు ట్యాక్సులు చెల్లిస్తేనే రిజిస్ట్రేషన్లు చేయాలని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు మున్సిపల్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేయాలంటే వేకెట్ ల్యాండ్ ట్యాక్స్ (వీఎల్టీ) చెల్లించి అసెస్మెంట్ సర్టిఫికేట్ పొంది ఉండాలన్న నిబంధన విధించారు. దీంతో లే అవుట్ లేని వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు వీఎల్టీకి పెద్ద మొత్తంలో దరఖాస్తు చేసుకున్నారు. ఒక్కో దర ఖాస్తుదారుడు తన ప్లాటుకు సంబంధించి కనీసం రూ. 5 వేల నుంచి రూ. 10 వేలు ట్యాక్సు చెల్లించి దరఖాస్తు చేసుకున్నారు. ఒక్క మంచిర్యాల మున్సిపాలిటీలోనే 600 వీఎల్టీ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఎల్‌ఆర్‌ఎస్ అంశం తెర పైకి వచ్చినందున వీఎల్టీ అసస్మెంట్ దరఖాస్తుల పరిస్థితి ఏంటో అర్థంగాక ప్రజలు తలలు పట్టుకొంటున్నారు. వీఎల్టీ దరఖాస్తులను సైతం పరిగణలోకి తీసుకోవాలనే విజ్ఞప్తులు ఉన్నాయి.

ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ప్రారంభం


క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

బెల్లంపల్లిరూరల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : బెల్లంపల్లి ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో బెల్లంపల్లి మండల సమాఖ్య ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్‌ను శనివారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాంటీన్‌లో నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ కిషన్, ఆర్డీవో హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, ఎంపీడీవో మహేందర్, తహసీల్దార్ జోత్స్న, ఏపీఎం శ్యామల,సీసీ సుందరేష్ పాల్గొన్నారు.

జాబితా ప్రదర్శన



కాసిపేట, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : రెండవ సాధారణ ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా శనివారం పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ఎంపీడీవో సత్యనారాయణసింగ్ విడుదల చేశారు. పోలింగ్ స్టేషన్‌ల తుది జాబితాను నోటీసు బోర్డులో అంటించామన్నారు. ఎంపీవో సఫ్దర్ అలీ,సీనియర్ సహాయకులు లక్ష్మీనారాయణ, తిరుపతి పాల్గొన్నారు.

మొక్కలు నాటి..



బెల్లంపల్లి, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : ఈనెల 17న మాజీ సీఎం కేసీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య శనివారం మొక్కలు నాటారు. అలుపెరుగని పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు మోటపలుకుల రాజశేఖర్, మల్లేష్, సంతోష్ పాల్గొన్నారు.

రక్త నమూనాల సేకరణ..



కోటపల్లి, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో శనివారం రాత్రి బోధకాల గుర్తింపు కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది రక్తనమూనాలు సేకరించారు. మొత్తం 300 మంది నుంచి రక్తనమూనాలను సేకరించినట్లు వైద్యాధికారిణి అరుణశ్రీ తెలిపారు. సీహెచ్‌వో సంగయ్య, హెచ్‌ఈవో జగదీష్, హెచ్‌ఏ సుధాకర్ పాల్గొన్నారు.

విద్యార్థుల అభినందన



బెల్లంపల్లి, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ కనబర్చిన బెల్లంపల్లి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ విద్యార్థులను శనివారం డీఐఈవో అంజయ్య అభినందించారు. విద్యార్థుల విజయానికి నిరంతరం కృషి చేసిన ప్రిన్సిపాల్, అధ్యాపకులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ దూట శ్రీధర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

దండేపల్లి: కోర్విచెల్మలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఎఫ్ఏ-1, ఎఫ్ఏ-2, ఎఫ్ఏ-3, ఎఫ్ఏ-4 పరీక్షలకు సంబంధించిన నిర్మాణాత్మక పరీక్షల అంతర్గత మూల్యాంకన మార్కుల వివరాలపై జిల్లా మానిటరింగ్ బృందం సభ్యులు శనివారం తనిఖీలు చేపట్టారు. బృందం సభ్యులు సుదర్శన్, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

●మెదక్ జిల్లాలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రిసోర్స్ పర్సన్స్ సీఆర్పీల కుటుంబాలకు ప్రభుత్వ పరంగా రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని దండేపల్లి మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు డిమాండ్ చేశారు. మృతి చెందిన రమేష్, శ్రీనివాస్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు నగేష్, సురేందర్ ఉన్నారు.

కోటపల్లి : మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థిని పారుపెల్లి సుప్రియ (9వ తరగతి) 18,19 తేదీల్లో ఉస్మానియా యూనివర్శిటీలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం అశోక్ తెలిపారు. విద్యార్థినిని హెచ్‌ఎం అశోక్, ఉపాధ్యాయులు లావణ్య, మధునయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీకాంత్ అభినందించారు.

మందమర్రిటౌన్ : పట్టణంలో అక్రమ కట్టడాలు చేపట్టిన దుకాణ సముదాయాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం మున్సిపల్ కమిషనర్ రాజలింగుకు బీఎస్పీ చెన్నూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రాజేంద్ర ప్రసాద్ వినతి పత్రం అందజేశారు.

జన్నారం : మండలంలోని కవ్వాల గ్రామానికి చెందిన దుర్గం మల్లేష్ (43) ఓమన్ దేశంలోని తలాల పట్టణంలో పనులు చేస్తుండగా గుండెపోటుతో ఈ నెల 2న మృతిచెందాడు. శనివారం రాత్రి మృతదేహం చేరుకోనున్నట్లు కుటుంబీకులు తెలిపారు.

భక్తి శ్రద్ధలతో జాతర నిర్వహించాలి

●ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా

●నేడు జాతరకు పోటెత్తనున్న భక్తులు

మందమర్రిరూరల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : గాంధారి ఖిలా మైసమ్మ జాతరను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఉట్నూర్ ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా సూచించారు. శనివారం సాయంత్రం గాంధారిఖిలా జాతర ప్రాంతాన్ని ఆమె పరిశీలించారు. అంతకుముందు గిరిజనులు, ఆదివాసీ నాయకపోడ్ సంఘం నాయకులు ఆమెకు బొక్కలగుట్ట వద్ద ఘనంగా స్వాగతం పలికారు. డప్పుచప్పుళ్లతో గుట్టపైకి తీసుకువెళ్లారు. జాతర ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం కాల బైరవుడికి పూజలు చేశారు. ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్ది భార్గవ్, లౌడం రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

●గాంధారిఖిలా మైసమ్మ జాతరకు ఆదివారం భక్తులు భారీ ఎత్తున తరలిరానున్నారు. జాతర ప్రారంభమైన రెండవ రోజు శనివారం గాంధారి ఖిల్లాలోని దేవతమూర్తులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం లక్ష్మీదేవతను ఖిల్లా పైకి తీసుకువెళ్లారు. ఈ జాతరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గడ్‌ల నుంచి ఆదివాసీలు, నాయకపోడ్‌లు అధిక సంఖ్యలో హాజరు కానున్నారు. ఇందుకోసం జాతర కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. రోడ్ల కిరువైపులా వివిధ స్టాళ్లను చిరు వ్యాపారులు ఏర్పాటు చేసుకున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు క్యాంపును ఏర్పాటుచేశారు. అలాగే జాతరలో డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఆదివారం జరిగే ప్రజా దర్బార్‌కు వేదికను ముస్తాబు చేశారు. జాతర ప్రాంతాన్ని మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాసరావు పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. అలాగే మందమర్రి సీఐ శశిధర్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. డిప్యూటీ తహసీల్దార్ రహీం దర్, పంచాయతీ కార్యదర్శి విద్యా లత, రామకృష్ణపూర్ ఎస్ఐ రాజశేఖర్ జాతర ఏర్పాట్లను పరిశీలించారు.


ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తాకు స్వాగతం పలుకుతున్న గిరిజనులు

ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి

జన్నారం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : సంత్ సేవాలాల్ జయంతిని మండలంలో బంజారా సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం మండల కేంద్రంలో ర్యాలీగా వచ్చి ధర్మారం చౌరస్తాలో జెండాను ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్, బీజేపీ నియోజకవర్గ నాయకుడు రితీష్‌రాథోడ్‌లు ఆవిష్కరించారు. భోగ్ బండార్ నిర్వహించారు.

అనంతరం సంత్ సేవాలాల్ సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవా సమితి నాయకులు ప్రకాష్ నాయక్, భీమ్‌లాల్ నాయక్, రాజునాయక్, మండల నాయకులు పాల్గొన్నారు.

కోటపల్లి : మండలంలోని సర్వాయిపేట గ్రామంలో శనివారం సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బంజారా నాయకులు బన్సీనాయక్, జన్యనాయక్, గుగులోత్ బాపునాయక్, రాజేష్, దేశ్యానాయక్, శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ పోటు రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

కాసిపేట : సోమగూడెం(కే) గ్రామంలో బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ హాజరై మాట్లాడారు. సంత్ సేవాలాల్ దేశ సంచారం చేస్తూ ప్రజలకు శాంతి, సహనం, సన్మార్గాలపై అవగాహన కల్పించారన్నారు. అనంతరం జెండా ఆవిష్కరించి భోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు. లంబాడా జేఏసీ జిల్లా అధ్యక్షుడు సబావత్ శంకర్ , నాయకులు అజ్మీర శ్రీనివాస్ పాల్గొన్నారు.

భీమారం: మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సేవాలల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌ను ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ భుక్య రాజ్‌కుమార్ నాయక్ ప్రారంభించారు. యువకులకు టీ షర్ట్లు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచు వడ్లకొండ రమాదేవి, తిరుపతి, బీఆర్‌ఎస్‌వీ మండల అధ్యక్షుడు భుక్య రాజేష్‌నాయక్, నాయకులు లక్ష్మణ్, బలరాంనాయక్, రాజు నాయక్, గుగులోత్ శేఖర్, మనోజ్, వంశీ పాల్గొన్నారు.

క్రీడాకారుడికి సన్మానం


శశివంత్‌రెడ్డిని సన్మానిస్తున్న మూల రాజిరెడ్డి

చెన్నూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 26వ తేదీ నుంచి డెహ్రాడూన్‌లో జరగనున్న కోలిండియా పబ్లిక్ సెక్టార్ క్రికెట్ పోటీలకు చెన్నూరుకు చెందిన చల్లా శశివంత్‌రెడ్డి ఎంపిక కాగా శనివారం రాత్రి కాంగ్రెస్ నాయకులు చెన్నూరులో ఘనంగా సన్మానించారు. ఉమ్మడి జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి మాట్లాడుతూ గోదావరిఖని సింగరేణి విభాగంలో విధులు నిర్వహిస్తున్న శశివంత్‌రెడ్డి క్రికెట్‌లో అద్భుతంగా రాణిస్తూ ప్రశంసలు పొందుతున్నాడన్నారు. సరైన ప్రోత్సాహం లేక ఐపీఎల్ వరకు వెళ్లలేకపోయాడని, వెళ్లి ఉంటే అక్కడ కూడా ప్రతిభ కనబర్చేవాడని రాజిరెడ్డి అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోగుల సతీష్, విజయ్ కుమార్, రవీందర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

గర్మిళ్ల, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 17 నుంచి మార్చి 5వ తేదీ వరకు విద్యార్థులకు కంటి పరీక్షలు చేస్తున్నట్లు డీఎంహెచ్‌వో హరీష్‌రాజ్ పేర్కొన్నారు. శనివారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 17న మంచిర్యాల మండలంలోని విద్యార్థులకు మొదటగా పరీక్షలు నిర్వహిస్తామన్నారు. నస్పూర్, హాజీపూర్, జైపూర్, చెన్నూరు, వేమనపల్లి, కాసిపేట, లక్షెట్టిపేట, జన్నారం, మందమర్రి మండలాల్లోని విద్యార్థులకు 8 ఆర్‌బీఎస్‌కే అంబులెన్స్‌ల ద్వారా తరలించి కంటి పరీక్షలు చేస్తామన్నారు. ఇందుకోసం నోడల్ ఆఫీసర్‌గా డాక్టర్ అనిత, జిల్లా ఎమినేషన్ అధికారులను నియమించామన్నారు. వైద్యులు సరిత రాథోడ్, చంద్రబాన్, శిల్ప, జిల్లా ఆప్తాల్మిక్ అధికారి శంకర్‌భాస్కర్‌రెడ్డి, జిల్లా కంటి వైద్యాధికారి యశ్వంతరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపడతామన్నారు. ఈ సమావేశంలో వైద్యులు హరిశ్చందర్‌రెడ్డి, భీష్మ, అనిత, శంకర్, వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

క్రమ శిక్షణతో విద్య బంగారు భవిష్యత్‌కు బాట


ఎమ్మెల్యే వినోద్‌కు జ్ఞాపికను అందజేస్తున్న పాఠశాల సిబ్బంది

బెల్లంపల్లి, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : క్రమ శిక్షణతో కూడిన విద్య బంగారు భవిష్యత్‌కు బాటలు వేస్తుందని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. శనివారం పట్టణంలోని కాల్‌టెక్స్ ఏరియాలో గల సెయింట్‌మేరీ ఉన్నత పాఠశాల సిల్వర్ జూబ్లి వేడుకలకు హాజరై మాట్లాడారు. పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడిన విద్యను అందించాలన్నారు. పట్టణాధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య, నాయకులు ప్రభాకర్, రమేష్, న్యాతరి స్వామి ఆర్డీవో హరికృష్ణ, రూరల్ సీఐ అఫ్జలుద్దీన్ పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ

బెల్లంపల్లి, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో బెల్లంపల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థినులు ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల డైరెక్టర్ రవి ప్రసాద్, ప్రిన్సిపల్ రాజారమేష్ తెలిపారు. విద్యార్థులు దీక్ష, రుచిత, సింధూజ, నిత్యశ్రీలు ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. వీరు ఈ నెల 18న హైద్రాబాద్‌లోని ఉస్మానియాయూనివర్శిటీ మైదానంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు మల్లేష్ యాదవ్, సంతోష్‌యాదవ్ పాల్గొన్నారు.



ముగిసిన వనదేవతల జాతర

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పెద్దవాగు సమీపంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న సమ్మక్క, సారలమ్మ జాతర శనివారం ముగిసింది. చివరి రోజు కావడంతో పట్టణంతో పాటు వివిధ మండలాల నుంచి భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా జాతర కమిటీ అధ్యక్షుడు తుమ్మ రమేశ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

రేషన్ దుకాణాల తనిఖీ

సిర్పూర్(టి), ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లోనవెల్లి, కర్జపల్లి, సిర్పూర్(టి) గ్రామాల్లో రేషన్ దుకాణాలను శనివారం రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ అధికారులు విస్తృతంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బియ్యం పంపిణీ చేసిన రికార్డులు, నిల్వలు పరిశీలించి వివరాలు సేకరించారు. రికార్డులు సక్రమంగా పెట్టనట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

కౌటాల, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కన్నెపల్లి ఎంపీయూపీఎస్ పాఠశాలలో శనివారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మాలీ సంఘం యువజన అధ్యక్షుడు మొర్లె పాండురంగ్ విద్యార్థులను ప్రోత్సహించడం కోసం 'నేను.. సావిత్రిబాయి పూలే' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పాండురంగ్‌ను అభినందించారు.

నేడు వైద్య శిబిరం

రెబ్బెన, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి ఏరియాలోని సీఈఆర్ క్లబ్‌లో ఆదివారం ఆయుర్వేద శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీపీ, షుగర్, అస్తమా, తదితర వ్యాధులు ఉన్న వారికి మందులు అందజేసామతని తెలిపారు.



మహమ్మారిలా కుష్ఠు

- జిల్లాలో 97మంది బాధితులు
- ఏటేటా పెరుగుతున్న వ్యాధిగ్రస్తులు
- ప్రారంభ దశలో గుర్తిస్తేనే మేలు

బెజ్జూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): అనారోగ్య సమస్యలతో పాటు అంగవైకల్యానికి ప్రధానంగా కుష్ఠు వ్యాధి కారణమవుతోంది. అది ఎప్పుడో గతిం చిందని జనం భావిస్తుంటే ఇటీవల పలువురు వ్యాధి బారిన పడడం ఆందోళన కలిగిస్తోంది. కొన్నేళ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పకడ్బందీ చర్యలు తీసుకోవడంతో వ్యాధి తీవ్రత తగ్గి వ్యాధిగ్రస్తులు తగ్గుతూ వస్తున్నారు. అంతరించి పోతుందనుకున్న తరుణంలో మహమ్మారి మళ్లీ విస్తరిస్తోంది. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వైద్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటి సర్వేలో మళ్లీ ఈ వ్యాధి చాపకింద నీరులా విస్తరిస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. జిల్లాలో 97మంది వ్యాధి బాధితులు ఉన్నారు. తీవ్రత పెరగకముందే అనుమానితులకు స్ర్కీనింగ్ పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందించేలా దృష్టి సారిస్తేనే వ్యాధి నియంత్రణలోకి వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు.

● ఇవీ లక్షణాలు..

కుష్ఠులో పీబీ (పాసిబాసిల్లరి), ఎంబీ (మల్టిబాసి ల్లరి)గా కేసులు ఉంటాయి. పీబీ అంటే అనుమానిత వ్యక్తి శరీరంపై దద్దులు, రిగి వర్ణపు మచ్చలు, అవ యవాల్లో స్పర్శ తక్కువగా ఉంటాయి. ఈ లక్షణాలతో పాటు వ్యాధి తీవ్రత తక్కువగా కనిపిస్తాయి. ఎంబీ కేసుల్లో ఈ లక్షణాలు ఎక్కువగా కనిపిస్తాయి. వీరికి వైద్యం కూడా అదే స్థాయిలో ఉంటుంది. ఈ వ్యాధి చలి ప్రాంతంలో, నదీ పరీవాహక ప్రాంతంలో వ్యాప్తి చెందే అవకాశం ఉన్నట్లు వైద్యాధికారులు చెబుతు బన్నారు. వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే కాళ్లు, చేతులు అంగవైకల్యం పొందడంతో పాటు ముఖం, చెవి దగ్గర ప్రభావం ఎక్కువగా కనిపిస్తుందని వైద్యాధికారులు చెబుతున్నారు. వ్యాధి సోకిన వారిలో మచ్చలు రావడంతో పాటు రెండో రకంగా ముఖం, చేతులు, కాళ్లపై బుడిపెలు, జ్వరం, ఒళ్లు, కీళ్ల నొప్పుల లాంటి అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. కుష్ఠు వ్యాధి నెమ్మదిగా పెరిగి లక్షణాలు బహిర్గతం కావడానికి సగటున మూడు నుంచి ఐదేళ్లు పడుతుంది. కుష్ఠు వ్యాధి ఎవరికైనా రావచ్చు. దీనికి వయస్సు, లింగబేదం ఉండదు.

● చికిత్స విధానం ఇలా..

వ్యాధిని రెండు రకాలుగా చికిత్స అందించేలా విభజించారు. పీబీ (పాసిబాసిల్లరి) లక్షణాలు ఉన్న వ్యక్తికి శరీరంలో ఒకటి నుంచి ఐదు మచ్చల వరకు ఏర్పడుతాయి. ఒక నరానికి మాత్రమే వ్యాధి సోకే అవకాశం ఉంది. సుమారు ఆరు నెలల పాటు చికిత్స అందిస్తారు. రెండోది ఆరు లేక అంతకంటే ఎక్కువ మచ్చలు ఉండడం, రెండు లేక అంతకంటే ఎక్కువ నరాలకు వ్యాధి సోకడం ఉంటే ఎంబీ (మల్టిబాసిల్లరి) అంటారు. అలా ఎక్కువ మొత్తంలో మచ్చలు ఉన్నవారు 12నెలల చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. నరాలకు క్రిమి చేరక ముందే పూర్తి చికిత్స అందిస్తే అంగవైకల్యం రాకుండా కాపాడుకోవచ్చు. కుష్ఠ వ్యాధి యండీటీ(బహుళ ఔషధ చికిత్స)తో 6నెలల నుంచి 12నెలల్లో పూర్తిగా నయం అయ్యే అవకాశం ఉంటుంది. ప్రారంభ దశలోనే గుర్తించి యండీటీ చికిత్స అందిస్తే అంగవైకల్యానికి దారితీయదని వైద్యులు తెలుపుతున్నారు.

● ఏటా రెండు సార్లు సర్వే..

వ్యాధి నియంత్రణలో భాగంగా ఏటా రెండు పర్యాయాలు ఇంటింటి సర్వే నిర్వహించి అనుమానితులను గుర్తించి వారికి అవసరమైన చికిత్స అందించాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా జిల్లాలో జనవరి 30నుంచి ఫిబ్రవరి 13వరకు పదిహేను రోజుల పాటు కుష్ఠు వ్యాధి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వ్యాధి నిర్ధారణకు సంబంధించి చాలా మంది అపోహలో ఉంటూ సర్వేకు దూరంగా ఉంటున్నారని చెబుతున్నారు. వ్యాధి ఉందని తెలిస్తే ఎక్కడ తమకు ఇబ్బందులు ఎదురవుతాయోననే ఆలోచనతో ఉండడం తోనూ సర్వేకు సహకరించడం లేదని తెలుపుతున్నారు.

వ్యాధి సోకిందని ఆందోళన వద్దు..



- ఇస్లావత్ శ్యాంలాల్, సహాయ కుష్ఠు నివారణ అధికారి, ఆసిఫాబాద్

వ్యాధి సోకిందని ఆందోళనకు గురి కావొద్దు. ఒక వ్యక్తికి తెల్లని, గోధుమ రంగులో ఎలాంటి స్పర్శలేని మచ్చలు ఉంటేనే కుష్ఠుగా నిర్ధారించే అవకాశం ఉంటుంది. అనుమానితులు ఉంటే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్తే అక్కడ స్ర్కీనింగ్ చేసి అవసరమైన చికిత్సను అందిస్తారు. వ్యాధి తీవ్రతను బట్టి 6నుంచి12 నెలల చికిత్స ఉంటుంది. అన్ని రకాల వైద్య సేవలు, మందులు పీహెచ్‌సీల్లో అందుబాటులో ఉన్నాయి.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

- కలెక్టర్ వెంకటేష్ దోత్రే



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష దోత్రే

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): పదో తరగతిలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధంచాలని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆ దిశగా దృష్టి సారించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరం నుంచి శనివారం జిల్లా విద్యాశాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంలో ఉపాధ్యాయులతో పాటు వారి తల్లిదండ్రుల పాత్ర కూడా కీలకమని చెప్పారు. ఆ దిశగా సహకరించాలని తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థులతో పాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రతి రోజు ఇంటి నుంచి వస్తుంటారని అన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థుల జీవితాల్లో పదో తరగతి చాలా ముఖ్యమని అన్నారు. వార్షిక పరీక్షలకు ఇంకా 30 రోజుల సమయం మాత్రమే ఉందని గుర్తు చేశారు. విద్యార్థులు ఇంటి వద్ద కూడా పరీక్షలకు సన్నద్ధమయ్యే విధంగా చూడాలని తెలిపారు. పదో తరగతి వార్షిక పరీక్షా ఫలితాలలో జిల్లాను ముందు స్థానంలో నిలిపేందుకు అందరు సమష్టిగా కృషి చేద్దామని తెలిపారు. సమావేశంలో డీఈవో గమనియల్, జిల్లా గిరిజనాభివృద్ధి శాఖాధికారి రమాదేవి, ఎస్సీ అభివృద్ధి అధికారి సజీవన్ పాల్గొన్నారు.

భోజనంలో మెనూ పాటించాలి



రికార్డులను పరిశీలిస్తున్న ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా

జైనూర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): సంక్షేమ హస్టళ్లలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజన వడ్డించాలని ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా అన్నారు. మండలంలోని పానాపటార్ ఆశ్రమోన్నత పాఠశాలను ఐటీడీఏ పీవో శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలన్నారు. నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవా లని సూచించారు. ఉపాధ్యాయులు ప్రతి రోజూ తరగతి గదులకు హాజరై విషయాల వారీగా పాఠాలు బోధించాలన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు సన్నద్ధం చేయాలని చెప్పారు. వందశాతం ఫలితాలు సాధించాలన్నారు. విషయాల వారీగా అవగాహన కల్పిస్తూ భయం పోగొట్టాలని సూచిం చారు. ఆనంతరం పాఠశాలలో వంట గదిని పరిశీలించి అన్నం రుచి చూశారు. కార్యక్రమంలో హెచ్ఎం ధారాసింగ్, వార్డెన్ ధర్మారాజ్ పాల్గొన్నారు.

రెండు క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

బెజ్జూరు, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని కుకుడ గ్రామానికి చెందిన అస్లాం ఖాన్ ఇంట్లో నిల్వ ఉంచిన రెండు క్వింటాళ్ల రేషన్‌బియ్యంను శుక్రవారం రాత్రి పట్టుకున్నట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. పక్కా సమాచారం మేరకు ఇంట్లో తనిఖీలు చేపట్టగా మహారాష్ట్రకు తరలించేందుకు సిద్ధంగా ఉన్న రెడు క్వింటాళ్ల బియ్యం పట్టుబడ్డాయని చెప్పారు. బియ్యంను స్వాధీన పర్చుకుని అ స్లాం ఖాన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పవీణ్‌కుమార్ తెలిపారు.

వంద శాతం ఆస్తి పన్ను వసూలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీపీవో భిక్షపతి

వాంకిడి, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఆస్తి పన్ను వంద శాతం ఈ నెలాఖరులోగా వసూలు చేయాలని డీపీవో భిక్షపతిగౌడ్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటి పన్ను, నర్సరీల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని గ్రామ పంచాయతీల్లో వంద శాతం ఇంటిపన్ను పూర్తి చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. నర్సరీల నిర్వహణ, శానిటేషన్, పన్ను వసూలుపై ఆయా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వేసవి కాలం సమీపిస్తున్నందున గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని తెలిపారు. సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంపీవో ఖాజా అజీజుద్దీన్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ మహారాజ్‌కు ఘన నివాళి

చింతలమానేపల్లి, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లంబాడీహెట్టి గ్రామంలో శనివారం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం రవీంద్రనగర్-1 గ్రామం వరకు ర్యాలీ నిర్వహించి చౌరస్తా వద్ద జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సేవాలాల్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. క్యాక్రమంలో మాజీ ఎంపీపీ నానయ్య, మాజీ జడ్పీటీసీ శ్రీదేవి, నాయకులు వెంకయ్య, ధన్‌రాజ్, సోమేష్, బలరాం, ఉమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

వాంకిడి, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ చిత్రప టానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బంజారాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అజయ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు దీపక్‌ముండే, గుర్నులే నారాయణ, బంజార సంఘం నాయకులు రాథోడ్ విఠల్, గులాబ్, బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.

కెరమెరి, (ఆంధ్రజ్యోతి): సేవాలాల్ మహారాజ్ ఆశయాలు కొనసాగించాలని బంజార సంఘం నాయకులు అన్నారు. సేవాలాల్ జయంతి సందర్భంగా కెరమెరి, అనార్‌పల్లి, దేవాపూర్, తుమ్మగూడతో పాటు పలు గ్రామాల్లో సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో శంకర్‌నాయక్, రూప్‌లాల్‌నాయక్, వెంకట్‌రాంనాయక్, రాథోడ్ రాందాస్, దత్తు, తదితరులు పాల్గొన్నారు.

లింగాపూర్, (ఆంధ్రజ్యోతి): సేవాలాల్ మహారాజ్ ఆశయాలు కొనసాగించాలని ఆల్ ఇండియ బంజార సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు రవిందర్, లింగాపూర్ గ్రామా నాయక్ కిరణ్‌కుమార్, సేవాలాల్ జయంతి ఉత్సవ సమితి అధ్యక్షుడు శివప్రసాద్ అన్నారు. సేవాలాల్ జయంతి కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. అనంతరం 22వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించే జయంతి పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



చింతలమానేపల్లిలో సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గ్రామస్థులు, నాయకులు



కెరమెరి మండలంలో పూజలు చేస్తున్న నాయకులు



లింగాపూర్‌లో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

పోలింగ్ స్టేషన్ల తుది జాబితా ప్రచురణ

ఆసిఫాబాద్‌రూరల్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు త్వరలో నిర్వహించనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి తుది పోలింగ్ స్టేషన్ల జాబితాను ప్రచురించామని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రాల్లో ఆయా మండలాల అధికారులు ప్రచురిస్తున్న నేపథ్యంలో ఆసిఫాబాద్ ఎంపీడీవో శ్రీనివాస్ కార్యాలయ ఆవరణలో పోలింగ్ స్టేషన్ల జాబితా ప్రచురించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల వారీగా పోలింగ్ స్టేషన్ల జాబితా ప్రచురించామని తెలి పారు. కలెక్టర్ ఆదేశాలతో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది బాలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి): మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు కేటాయించిన పోలింగ్ స్టేషన్ల జాబితాను శనివారం ఎంపీడీవో కార్యాలయంలో నోటీసు బోర్డుపై కలెక్టర్ ఆదేశాల మేరకు సిబ్బంది అంటించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ఈ పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

'చలో హైదరాబాద్' పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు

తిర్యాణి, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఈ నెల 20న తలపెట్టిన చలో హైదారాబాద్ కార్యక్రమ పోస్టర్లను ఆ పార్టీ జిల్లా నాయకుడు బండారి తిరుపతి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలో హైదరాబాద్‌కు కార్యక్రమానికి ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవం తం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు విలాస్, చంద్రయ్య, రాందాస్, ప్రవీణ్, రమేష్, విజయ్, శ్రీకాంత్, గౌతమి, పల్లవీ తదితరులు ఉన్నారు.

రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను సీపీఐ న్యూ డెమోక్రసి పార్టీ నాయకులు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) నాయకుడు బండారి తిరుపతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరుగ్యారంటీల హామీలు ఇంత వరకు పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలైనా హామీలు అమలు చేయకుండా దాట వేస్తోందని చెప్పారు. ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఇఫ్టూ ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు పోశం, గోలేటి శ్రీనివాస్, న్యూడెమోక్రసి నాయకులు చందు, భీమేష్, నరేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

27న సామూహిక వివాహాలు

జైనూర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): సిర్పూర్(యు) మండలంలోని మహాగాంలో ఈ నెల 26 నుంచి నిర్వహించే మహా శివరాత్రి జాతర సందర్భంగా 27న సామూహిక వివాహాలు నిర్వహించనున్నామని పీఠాధిపతి కైలాస్ మహారాజ్, జిల్లా మేడి కుర్సెంగ మోతీరాం అన్నారు. జైనూర్ మండల కేంద్రంలో సిర్పూర్(యు) మండలంలోని మహాగాంలో ఈ నెల 26 నుంచి నిర్వహించే మహా శివరాత్రి జాతర నిర్వహణ పోస్టర్లను శనివారం ఆదివాసీ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని సిర్పూర్(యు) మండల పరిధిలో గల మహాగాంలో ఏటా మహా శివరాత్రి సందర్భంగా జాతరతో పాట మహాపూజ, సామూహిక వివాహాలు నిర్వహించడం అనవాయితీగా వస్తోందన్నారు. ఈ సందర్భంగా ఆర్థిక స్థోమత లేని నిరుపేదలకు కుల మతాలతో సంబంధం లేకుండా సామూహిక వివాహాలు నిర్వహించనున్నామని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాతరకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గోండ్వాన గోండ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం ఆనంద్ రావ్, సార్‌మెడీలు ఆత్రం ఆనంద్‌రావ్, జుగునాక దేవరావ్, మేస్రాం తాను, మడావి శేష రావ్, మేస్రాం షేకు, నీలకంఠ్, మారుతి, కుంర శంకర్, కుంర శాంరావ్ పాల్గొన్నారు.



మహా శివరాత్రి జాతర పోస్టర్లను విడుదల చేస్తున్న ఆదివాసీ నాయకులు

అటవీ ప్రాంతంలో నిప్పు పెడితే చర్యలు

సిర్పూర్(టి), ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): తునికాకు, ఇప్పపువ్వు సేకరణ తదితర కారణాలతో అటవీ ప్రాంతంలో నిప్పు పెడితే ఉపేక్షించేది లేదని ఎఫ్ఆర్వో ఇక్బాల్ హుస్సేన్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అడవికి నిప్పు పెట్టడం వల్ల జంతువులకు అవసరమైన ఆహారం అగ్నికి ఆహుతి అవుతుందని చెప్పారు. అగ్నిలో చిక్కుకుని వన్యజీవులు మరణించిన సంఘటనలు ఉన్నాయని తెలిపారు. పెద్దపులి దాడిలో మరణించిన పశువుల యజమానులకు నష్ట పరిహారం విడుదల కావడంతో ఎఫ్ఆర్వో ఆదేశాల మేరకు సెక్షన్ ఆఫీసర్ మోహన్‌రావు అందజేశారు. చిన్న మాలినికి చెందిన సుర్పం గన్నుకు రూ.22 వేలు, సుర్పం జంగుకు రూ.27 వేలు, మేడిపల్లికి చెందిన సెడంకి భీంరావుకు రూ.12 వేల పరిహారం అందజేశారు. కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమంలో పండ్ల పంపిణీ

రెబ్బెన, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): గోలేటి అనాథ ఆశ్రమంలో తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం పండ్లు, బిస్కెట్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య సంఘం అధ్యక్షుడు కోట సుధాకర్, సుమలత, గోపాలకృష్ణ, పోటు బాపు, రాజేంద్రప్రసాద్, ఆజ్మీర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.